# అంతర్వేదన



కథకు కాళ్ళా ముంతకు చెవులా లేవంటే ఇప్పట్లో నేను చస్తే ఒప్పుకోను. చెవులున్న ముంతల్ని నే నాట్టే చూసినట్టు దబాయించను గాని, కాళ్ళున్న కథల్ని బోల్డింటిని స్వయంగాఎరుగుదును. అయితే కథకు కాళ్ళుండటం క్వాలిఫికేషనో, డిస్క్వాలిఫికేషనో ఖచ్చితంగా చెప్పలేను. కాని ఎంతో చిత్రం అనిపించిన కథగూడా జీవితమంత విచిత్రంగా కనిపించకపోవటం ఒక్కటే నాకు పెద్ద లోటులా అనిపిస్తూంది. అలా అనిపించటానికి కారణాలు లేకపో లేదు. కథలో ఉన్న క్రమశిక్షణ జీవితంలో చస్తే కనిపించదు. కథలా జీవితం ఎప్పుడూ సహజంగా నడవదు. కథలోలా జీవితంలో మలుపులకు లింకులు ఉండవు. కథలోమల్లే జీవితంలో సంఘటనలకు ఒకే ఒక అర్థం ఉండదు అథవా ఉన్నట్టు అనిపించినా అది ఎంతకాలం అర్థం అనిపిస్తుందో, ఎప్పుడు అనర్థంగా మారుతుందో చెప్పటం కష్టం.

జీవితం మధ్య మధ్య చదవడం కుదరని సీరియల్ కథ అన్న సిద్ధాంతం కంటే మరే ఉదాహరణము అక్కర్లేదు నా తెలివితక్కువతనాన్ని నిరూపించుకో డానికి. మూణ్నెళ్ళ అఖండంగా ఆలోచించి, అహో రాత్రాలు మధనపడి, రాధను కాక రమణినే పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు నా తెలివితేటలకు నేనే ఉబ్బి తబ్బిబ్బయి పోయాను. ఇంత స్వల్పకాలంలో ఇంత గొప్ప నిర్ణయం చేయగలిగినందుకు నన్ను నే నభినందించుకున్నాను దేశ కాల పరిస్థితుల ఒత్తిడిని నిభాయించుకుని, నిష్పాక్షికమైన నిర్ణయాలు చేయగల గడం మానవునికి ఇంకా సాధ్యమేనని నేను తొలిసారిగా నిరూపించగలిగానని రొమ్ములు విరిచేసుకున్నాను గూడాను. కానీ తీరా పెళ్ళయినా కాకముందే నా నిర్ణయం పొరపాటేమోనన్న అనుమానం నన్ను తొలవడం మొదలెట్టింది. పెళ్ళయి సంవత్సరం తిరక్కముందే నేను రాధను చేసుకోకపోవడం పొరపాటే అని రూఢి అయిపోయింది. అయినా ఆ పొరపాటుకు నేను ఒక్కడినే బాధ్యుణ్ణి కాదని సమర్థించుకున్నాను. ఆ కాస్త పొరపాటు ఒంటపట్టించుకుని బాధ పడిపోవటం తెలివితక్కువ అనుకున్నాను కూడాను. కానీ నేను చేసిన పని పొరపాటు కాదని, క్షమించరాని అపరాధం అని స్పష్టంగా తెలిసేసరికి చాలా ఆలస్యం అయింది.

రాధను పెళ్ళాడి ఉంటే నేను విలన్‌చేతిలో (అసలు హీరో బ్రతుకు కామెడీయో, ట్రాజెడీయో తెలిసినంత నిజాయితీగా) దెబ్బలు తినవలసిన స్టంటు ఎక్కడా రాసిపెట్టి లేదు. నాన్నగారుగాని, అమ్మగారు గాని, మేనత్తకూతురుగాని మంచి రసకందాయంలో అడ్డుపడి "నీవు దాన్ని ఎలా చేసుకుంటావో చూద్దాం" అని నడుం బిగిస్తారేమోనని దిగులు పడడానికి మేనత్తకి కూతురే పుట్టలేదాయె! నేను ఎం. బి. లో చేరకముందే అమ్మ మరో లోకం చేరుకున్నదాయె! వండి వార్చి వడ్డించే విధవక్కగా రున్నంత కాలం కొడుకును గురించిగాని, వాడు తెచ్చుకునే పెళ్ళాన్ని గురించిగాని తనుగా కలగజేసుకునే పెద్దమనిషిలా కనిపించలేదాయె నాన్నగారు!

అయినా పెద్దవారు గదా ఆయన! లక్ష వ్యాపకాల్లో నా పెళ్ళిసంగతి గుర్తుండి ఏడ్చిందో లేదోనని విస్పష్టంగా చెప్పానోమారు ఆయనతో, "నేను రాధను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అని. ఆయన "పెళ్ళా? రాధనా? నువ్వా? సర్లే!" అని మాత్రం అన్నారు.

దరిమిలా నా క్లాస్‌మెట్ రమణినే చేసుకోబోతూ పెళ్ళికూతురువాళ్ళు వాళ్ల ఇంటి దగ్గిరే పెళ్ళి జరగాలని పట్టుబడుతున్నారని చెప్పాను. అప్పుడు మాత్రం ఆయన ఓ క్షణం ఆలోచనలో పడిపోయి నట్లు కనిపించాడు. "రాధను చేసుకోవటం ఎందుకు మానేశావు?" అని అడుగుతారేమో ననిపించింది. ఈ ఎదురుచూడని జిజ్ఞాస నన్ను ఇరుకున పెడుతుందేమో నని ఇబ్బందిగా బాధపడ్డాను మరుక్షణంలో కండువా దులుపుకుని "పెళ్ళా? పట్టుబట్టారా? నీ కిష్టమేనా? సర్లే!" అని నా ఇబ్బందినీ దులిపేసి పోయారు. కాబట్టి ఆయన శాసిస్తారనిగాని, ఎలిపో ఇస్తారనిగాని ఎదురుచూడటానికి ఆస్కారమే లేకుండా పోయింది.

మరి నేను రాధను పెళ్ళి చేసుకోకపోవడానికి అవసరమైన కారణాల లిస్టు చాలాకాలం క్రిందటే తయారు చేసుకున్నాను. కాని ఇప్పుడు అవి నా మనస్సును కాస్తయినా ఆదుకోవడం లేదు. పైపెచ్చు నేను రాధను చేసుకోకపోవడంవలన ఎంత నష్టపోయానో అవి మాటిమాటికి ఎత్తిచూపుతూనే ఉన్నాయి.

'నేను రాధను ఎందుకు మోసం చేశాను?' అని నిర్బంధంగా ప్రశ్నించుకుంటే చిత్రమైన సమాధానం వస్తుంది, మధూ నా స్నేహితుడు కాబట్టి మధూ మరెవ్వరో అయితే ఈ సమాధానం అంత

చిత్రం అనిపించేది కాదు. నాకే అర్థంకాని ప్రశ్నకు అంతకన్నా విపులమైన సమాధానం ఆశించటం నన్ను హింసించుకోవడమే అవుతుంది.


మధూ స్వయంగా రాధకు అన్న. అసలు అలా కావడంచేతే నాకు రాధను ప్రేమించే అవకాశం దొరికింది. ఎవర్నయినా బలవంతాన వెంటపడి ప్రేమించే ధైర్యం నాకు ఎప్పుడట లేదు. మరీ ఆర్భాటమూ, ఆయాసమూ తగలని పనులు చేయడమే నాకు మొదటినించి అలవాటు. నా జోక్యం పెద్దగా అవసరం లేకుండానే జీవితం సాఫీగా జరిగిపోయేలా కనిపించబట్టే దరిమిలా హఠాత్తుగా రమణిని పెళ్లి చేసుకోవడం సంభవించింది.

రాధకు ప్రేమించడం ఒకటే తెలుసు. "ప్రేమించడం ఆలోచించటంకన్నా చాలా సులువు. నన్నెప్పుడూ ప్రేమించనీ. ఆలోచించనీకు" అనేది. రాధ ఊపిరినీ, నవ్వునీ, చీరచుంగుల సవ్వడినీ వెంటనే గుర్తుపట్టగల నేను, ఈ మాటల్లోని రాధను వెంటనే గుర్తు పట్టలేకపోయాను. తనతో మాట్లాడుతూన్నప్పుడు వణుకుతూన్న నా పెదవుల్ని, మెరుస్తూన్న నా కళ్లని చిత్రంగా జోకొడుతూ ఊకొట్టేది. "రాధీ! నీవు నా ఆకలివీ. దప్పికవీ, రాధీ!" అంటే రాధ గలగలా నవ్వేది. "నన్ను అన్ని పేర్లతో ఎందుకు పిలుస్తారు? ప్రపంచంలో నేను ఒక్క మీ పిలుపు కోసమే బ్రతుకుతున్నాను. మీరు పిలవడానికి ఒక్క 'రాధ' అన్న పేరు చాలదా?" రాధ ఆవేశపడటం నేను ఎప్పుడూ ఎరుగను. సింప్లిసిటీ అంటే నాకు ఎంత ఇష్టమో రాధకుగూడా అంతే ఇష్టం. అంచేతే నేను రాధనుండి వేరుపడిన మనిషిగా ఎప్పుడూ ఆలోచించలేదు. "రాధీ! పెళ్లిదాకా మనమిద్దరమూ ఒకటే అని తెలీనీకు. ఒకేమారు ధామ్మనిపించేలా పెళ్లిపేపర్లు గుద్దేయించి అందరినీ (మధూనుగూడా కలుపుకుని) ఆశ్చర్యంలో ముంచేయాలి" అన్నాను. మూడవ సంవత్సరం చదువు ముగించి వచ్చిన రోజుల్లో ఓ నాడు. అందాకా చిగురుకొమ్మ గులాబీలా నవ్వుతూన్న రాధీ సిగ్గులా మొగ్గలా నా గుండెల్లో తల ముడుచుకొని "ఊఁ. . ." అంది.

తరవాత రెండేళ్లకి పెళ్లిపేపర్లయితే వేయించాను, పంచరంగులకు ఇంకా ఒకటో ఆరో అదనంగా రంగులు కలుపుకునే! కానీ పెళ్లికూతురుస్థానంలో ఎలిమెంటరీ బడిపంతులు రాధకాక ఫైనల్ ఎం. బి. బి. ఎస్. రమణి ఉండిపోయింది.

రాధకు నేను స్వయంగా పెళ్లిపేపరు ఇద్దామను కున్నాను. పెళ్లిపేపరు తీసుకుని చదువుకున్న రాధ ముఖం ఎలా ఉంటుందో చూడాలనుకున్నాను. తీరా ప్రయత్నించి చూద్దామనుకునేసరికి నేను రాధ ఇంటి గడప తొక్కలేకపోయాను సరికదా గుంటూరు వదిలి ఊరిలో అడుగు పెట్టలేకపోయాను. ఒక్క మధూకు మాత్రం పోస్టుచేసి బలవంతాన రాధను మనసులోంచి వెలివేశాను.

కానీ రాధ నన్ను వెలి వేయలేదు. పెళ్లిపీటలమీద కూర్చున్న నేను ఎలెక్ట్రిక్ క్రెమటోరియంలో శవంలా మాడిపోయాను. మధూ, రాధా ఇద్దరూ నా కెదురుగా నవ్వుతూ నించున్నారు. గబుక్కున లేచి వాళ్ళు కనిపించని చోటికి పారిపోదామనిపించింది. తలంబ్రాల

ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్,



పోస్తున్నానన్న మాటేగాని రాధ రక్తంలోని ఎర్ర కణాల్ని, తెల్లకణాల్ని ఏరి రమణికి ధారపోస్తున్నా ననిపించింది. భూగోళంలా నా తల తన చుట్టూ తాను తిరుగుతూ, రాధచుట్టూ తిరుగుతూంది. నేను అసలు మూర్ఛపోయానా?

నాకు స్పృహ వచ్చి చూసేసరికి రమణి నన్ను మోచేత్తో పొడుస్తూంది, "లేవండి. పెళ్లితంతు ముగిసింది" అని. చుట్టూ మరదళ్లూ బావగార్లూ నవ్వుతున్నారు. "అప్పుడే పెళ్లి అయిపోవడం బావగారికి ఇష్టం లేదల్లే ఉంది."

నాకు ఎదురుగా ఇంకా రాధే కనిపిస్తూంది. విచిత్రం—ఏడుస్తూ కాదు, నవ్వుతూ!

ఎందుకు నవ్వుతూంది?

'పెళ్లవగానే ఏమయింది?' అవా?

ఏం చేస్తుంది?

రమణితో చెబుతుందా?

రమణి నాన్నగారితో చెబుతుందా?

వాళ్లు రాధమాటలు నమ్ముతారా?

మధూ ఏమనుకుంటున్నాడు?

'విశ్వాసఘాతకుడు! దుర్మార్గుడు . . . వగైరా ... అవా?

రమణి మళ్లీ మోచేత్తో పొడిచినట్టుంది. తిరిగి తెలివి వచ్చింది.

"అరుంధతి కనిపించిందని చెప్పండి."

"ఎవరు? అరుంధతా?"

"ఎవరో ఒకరు కనిపించిందని చెప్పండి. చాలు!"

"కనిపించింది" అన్నాడు.

రమణి "అమ్మయ్య!" అని నిట్టూర్చింది.

నేను ఏమని నిట్టూర్చాలి?

నాకు అరుంధతి కనిపించడం లేదు.

రమణి కనిపించడం లేదు.

పెళ్లి కనిపించటం లేదు.

ఒక్క రాధే కనిపిస్తూంది. ఒక్క రాధ!

నేను శవపరీక్ష చేసి పాతేయించిన శవం చెట్టయి మొలిచి పూచిన పువ్వుల్లా రాధ ముఖాన నవ్వులు పూస్తున్నాయి.

నిన్ను ఎవ్వరు పిలిచారు? ఎందుకు వచ్చావు?

ఇంకా నన్ను మోసం చేద్దామనుకుంటున్నావా?

ముఖం చూస్తే జాలిపడి పెళ్లి చేసుకుంటా ననుకున్నావు కాబోలు! పాపం! ఇన్నాళ్లూ నీవూ మధూ కలిసి ఆడిన నాటకం నాకు తెలీదనుకున్నావా?

నేను నిన్ను పెళ్లి చేసుకునేలా చూడ్డానికేగా మీ అన్న నాతో సహవాసం చేశాడు?

మీ అన్నతో లాలూచీపడేగా నీవు నన్ను ప్రేమించ నిచ్చావు?

నన్ను బాగా బుట్టలో వేయవచ్చు అనుకుని మన సంగతి తెలిసీ తెలియనట్టు నటించాడు కదూ మీ అన్న?

మీ ప్రేమలూ, మాటలూ, వల్లమాలిన అభి మానాలూ ఎరవేసి నన్ను పట్టుకుందామనుకున్నారా?

ఎంత పాడుబుద్ధి మీది!

మళ్లీ ఏ ముఖం పెట్టుకుని నన్ను చూడ్డానికి వచ్చారు? కాకపోతే, ఒక్కనాడు...ఒక్కనాడైనా...అడిగావా నీవు నన్ను "ఏమండీ! మన పెళ్లి ఎప్పుడు?" అని.

**ప్రేమించడం ఆలోచించడం కన్న చాల సులువు. 'నన్ను సదా ప్రేమించనీ, ఆలోచించనీకు' అనే స్త్రీని వదులుకునే పురుషుడు దౌర్భాగ్యుడు. అందుకే ప్రతి వ్యక్తి జీవితం మధ్యమధ్య చదవడం కుదరని సీరియల్ నవల అవుతుంది. చదవని భాగాల్లోనే ప్రధానాంశాలు ఉండిపోతాయి. ఆ లోపం ఎప్పుడు లోపమే.**

మన పెళ్లికి అది చెయ్యాలి, ఇది చెయ్యాలి అని నేను చెబుతూంటే ఓ వరమిాయని వేలుపులా నవ్వుతూ కూర్చునేదానివి. నేను మనసు విప్పి చెబుతున్నా నీకు ఎందు కంత డాబు?

పోనీ మీ అన్నయ్యఅయినా ఓ మాటు "ఒరే సుధా! నీవూ నేనూ ఇంతోటి స్నేహితులంగదా! మన స్నేహం ఇలాగే బాంధవ్యంకూడా అయితే ఎంత బావుండి పోను!" అని ఎందుకు అనకూడదు? పెళ్లాడక వీడెక్కడికి వెడతాడులే అన్న అహం కాకపోతే!

మీ ఇద్దరే అనుకుంటే ఆ మూడుకాళ్ల ముసలమ్మ... ఆవిడ ఏం తక్కువ తిన్నదా? "కూతురు పెళ్లి చేయాలి" అంటుందే కానీ "బాబూ! నీవు మా ఇంట్లో మనిషిలా కలిసిపోయావు. మా అమ్మాయి రాధను చేసుకుని మా ఇంటిమనిషివి కారాదూ?" అని ఎందు కడగకూడదు?

మీ కందరికీ ఒకటే గర్వం!

మీ అందరికీ ఒకటే ధైర్యం! నేను బుట్టలో పడిపోయానని.

కానీ . . . కానీ . . .

ఇప్పుడు తెలిసిందా ఎవ్వరు బుట్టలో పడ్డారో!

మళ్లీ నేను స్పృహలోకి వచ్చాను. మధూ నన్ను పట్టుకుని కుదుపుతున్నాడు.

"ఏరా? నడుస్తూనే కలవరిస్తున్నావా?"

"నేనా? లేదే? ఇంటికి వచ్చేశామా?"

"ఇంటికా? రాధను చూడాలన్నావు!"

"అవునవును. ఏదీ రాధ? కనిపించదే?"

ఏదీ? చుట్టూ చీకటిదయ్యాలు, చెవులు చిల్లులు పడేలా హోరుమని, కీచుమని నే పథ్య సంగీతాలూను!

* * *

రాధ రమణితో ఇట్టే నేస్తం కలిపేసింది. క్షణాల మీద వాళ్లిద్దరూ ప్రాణమిత్రులయిపోయారు. రమణికి నన్ను గురించి ఏమైనా చెబుతుందేమోనని లోలోపల బెరుగ్గానే ఉన్నా బయటికి మాత్రం ధైర్యంగానే ఉన్నాను. సాధ్యమయినంతవరకు రాధ కంటబడకుండా తప్పించుకుంటున్నాను. కాని రాధ నన్ను తప్పించి తిరిగే ప్రయత్నమూ చెయ్యలేదు, నొప్పించి తిరిగే ప్రయత్నమూ చెయ్యలేదు. మధూలోకూడా కించిత్తు

## కు. ప. రెడ్డి

మార్పయినా లేదు. ఏమీ చెక్కు చెదరకుండా ఉన్నాడు.

వీళ్ళు ఇంకా ఏం నాటకం ఆడుతున్నారు?

రాధ నన్ను నిజంగా ప్రేమించి ఉండలేదా?

మరి ఇప్పుడు కొంచెమైనా బాధపడటం లేదే?

నేను మోసం చేశానని ఎందుకు అనుకోడం లేదు?

నా వంక కసిగా చూడ రెందుకని?

నన్ను అసహ్యించుకోవడం లేదు ఎందుకని?

నేను నమ్మించి మోసం చేశానని మధూ అనుకోవడం లేదా?

వీళ్ల అసహ్యాన్ని, కసిని, బాధను చూసి సంతృప్తి పడదామనుకున్నాను.

వీళ్లు మనుషులు కారా?

కాక, నేను మనిషిని కానా?

నేను అత్తవారింట ఉన్న నాలుగు రోజులూ మధూ నా వెంటే ఉన్నాడు. వాడి వాలకం చూస్తే వాడికి ఏమీ తెలిసినట్టు లేదు. రాధ వాడికి ఏమీ చెప్పినట్టు కూడా అనిపించటం లేదు. అసలు రాధ తరహా చూస్తే నేను ప్రేమించిన రాధ నూటికి నూరు పాళ్లు ఈవిడ కాదనిపిస్తూంది.

నాలుగు రోజులు పోయాక రమణి గుంటూరు ప్రయాణమై వెడుతూ మధూతో అంది, "రాధను నా వెంట గుంటూరు తీసుకువెళుతున్నాను" అని.

మధూ సాభిప్రాయంగా రాధవంక చూశాడు. "కొత్త పెళ్లికూతురిని అప్పుడే ఒంటిగా వదిలెయ్యడం బావుండదు గదా!" అంది చిరునవ్వుతో రాధ. మధూ ఏదో మాట్లాడబోతున్నవాడల్లా సెలవు మరో అయిదు రోజులు పొడిగిస్తూ రాధ ఇచ్చిన లీవులెటరు అందుకుని మడిచి జేబులో దోపుకుని నా వైపు తిరిగాడు: "నీ ఖర్మరా! ఏం చేద్దాం! ఆడంగులిద్దరూ ఏదో పెద్ద ఎత్తులోనే వ్యవహారం నడిపిస్తున్నారులా ఉంది. ఇంతకీ నీ ముఖాన కొన్ని రోజులు విరహం రాసిపెట్టి ఉంది. పద పద" అన్నాడు. నే నెలాగూ ఇరవై రోజులు ముందే సెలవు పెట్టేశాను, రమణి వెంట గుంటూరు వెళ్లి రావచ్చని. కాని రమణివెంట రాధ ఉండటంవలన కిక్కురుమనకుండా మధూ వెంట ఊరికి వచ్చేశాను.

ఆ తరవాత అయిదు రోజులకు రాధ ఊరికి రాలేదు. రాధకు ఆరోగ్యం బాగా లేదని, అలాగని ఆందోళన పడవలసిన అవసరంకూడా లేదని, కాకపోతే ఇంకో అయిదు రోజులు సెలవు పొడిగించవలసిందని మధూకు తెలప మని రమణి ఉత్తరం రాసింది. నేను ఆ ఉత్తరాన్ని యథాతథంగా మధూకు ఇచ్చివేశాను.

రమణివెంట వెళ్లటం ఎలాగూ పడలేదు. సెలవు పెట్టి గోళ్లు గిల్లుకుంటూ కూర్చుండడంకంటే హైదరాబాదు వెళ్లి రమణికి దగ్గిరగా ఉండే చోటుకు బదిలీకైనా ప్రయత్నిద్దామని అనుకున్నాను. కాని మా మెడికల్ డైరెక్టరు ప్రపంచారోగ్యసభలో పాల్గొన డానికి ఢిల్లీ వెళ్లాడని, ఇప్పట్లో హైదరాబాదు వెళ్లినా ప్రయోజనం లేదని తెలిసింది. అందుచేత ఇంకా రెండు రోజులు సెలవు మిగిలి ఉండగానే బయలుదేరాను డ్యూటీలో జాయినవుదామని. మధూ నా వెంట స్టేషనుకు వచ్చాడు. టికెట్టు తీసుకొని, రెండు గరమ్ చా వేసుకుని ప్లాటుఫారంమీదికి

(తరువాయి 38 వ పేజీలో)

పండిత డి గోపాలాచార్యులవారి
బాల ప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి న్ రోడ్ మదరాసు 17
2

1969 లో మీ అదృష్టము
ఏదైన ఒక పుష్పం పేరును, మీ చిరునామాయును వ్రాసిన ఒక పోస్టుకార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను,



బదిలీ, సంతానం, వివాహ సౌఖ్యం మొదలైన వివరములు, దుష్టగ్రహ వీక్షణలకు శాంతివిధానములతో పాటు రు. 1—25 పై. లకు పంపగలము. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.
PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A.P.)
P.B. No. 86, JULLUNDUR CITY

మీకు సంతానం లేదా!



స్త్రీ సంజీవి
నెం2
సంతాననిధి
అమూల్యము, శక్తివంతమునైన మూలికల యోగము. ఆపరేషన్లు చేయించి, నిరాశ చెందిన పోదరీమణులు సంతానవతులై యోగ్యతాపత్రము లిచ్చియున్నారు.
వెల: రు. 10/- పోస్టేజి ప్యాకింగ్ అదనం
శ్రీ నాగార్జున మూలికా కుటీరం,
రైల్వేస్టేషను వద్ద, రామాలయం వీధి,
తెనాలి—2.

# అంతర్వేదన

( 35 వ పేజి తరువాయి)

చేరుకునేసరికి అలవాటు ప్రకారం ఆలస్యంగా నడిచే రైలూ స్టేషను చేరుకుంది. హడావిడిగా నేను ఎదురుగా ఉన్న సెకండ్‌క్లాసు కంపార్టుమెంటు ఎక్కబోతున్నాను.

"ఎందుకండీ అంత తొందర! ఈ స్టేషనులో రైలు పది నిమిషాలు ఆగుతుంది. ముందు నన్ను దిగనివ్వండి."

నేను లోపలికి కాలు పెట్టబోతూ అలాగే నిలుచుండిపోయాను. ఎదురుగా రాధ. నాకు క్రితం కనిపించిన రాధ కాదు. రమణివెంట గుంటూరు వెళ్ళిన రాధకాదు. సన్నగా, పాలిపోయిన ముఖంతో, నీరసంగా నవ్వుతూ, పెద్ద జబ్బునుండి కోలుకుని వచ్చిన రాధ!

"రమణివెంట మీరు వెళ్ళకుండా అడ్డుకున్నానని కోపంగా ఉందా? అలా మింగేసేలా చూస్తున్నారు." అంది చిరునవ్వుతో.

కనిపించని దేనికోసమో వెదుకుతూ నేను రాధముఖం కేసి విశ్శబ్దంగా చూస్తూ ఉండిపోయాను.

మళ్లీ తనే అంది: "అలా అడ్డం నించుంటే నే నెలా వెళ్ళగలను?"

పక్కకు జరిగి దారి ఇచ్చాను.

రాధ దిగింది.

"మా శ్రీమతి ఖూ మిమ్మల్ని రమ్మంది" అంది చిలిపిగా.

మనసును ఆక్రమించుకుని మనిషి నిండా విస్తరించుకోవాలని చూస్తూన్న తుఫానును రాధ చూడకుండా కంపార్టుమెంటులోకి నడిచి పీటుమీద కూలబడ్డాను. రాధ చేతిలోని సూట్‌కేసు మధూకు ఇచ్చి "ఇదేమిటి? మీరు గుంటూరు వెళ్లక ఇలా వెడుతున్నారే!" అంది తిరిగి నన్ను ఉద్దేశించి.

రాధ మాటలు నాకు వినిపిస్తూనే ఉన్నాయి. ఆదన్ని కాకపోయినా వాటికి సమాధానంగా భోరున ఏడవాలనిపించింది. లావాలా కన్నీళ్ళు చివ్వున ఎగసిపడేలా ఉన్నాయి.

మధూ కంపార్టుమెంటు కిటికీ దగ్గిరగా వచ్చాడు: "నేను వస్తా, మధా!"

నేను తల ఎత్తబోయాను.

"ఎందుకురా ఏడుస్తున్నావు?" అన్నాడు మధు నా చేతిమీద చేయివేసి.

"క్షమించండి, సుధా! నేను మిమ్మల్ని బాధ పెట్టానా?" అంది రాధ.

నేను చివ్వున తల ఎత్తాను. రాధ వ్యంగ్యంగా మాట్లాడుతూందా? లేదు. మధూ మెరకవించి జాలిగా, ప్రేమగా, ఓదార్పుగా చూస్తూన్న కళ్ళు నన్ను మరింత నలిపివేసేలా మాట్లాడుతున్నాయి.

అప్రయత్నంగా మధూ వేపు జరిగి అన్నాను: "నీవు దేవతవి, రాధా!"

రాధ తల అడ్డంగా ఊపింది. "వద్దు, సుధా! మనిషిగా నాకు క్షమించగలిగే అధికారం చాలు. దేవతనై శపించే అధికారాన్ని నా కివ్వకు. ఎంత నిగ్రహించుకున్నా ఎప్పుడో ఒకప్పుడు సానిని దుర్వినియోగం చేసి మనస్తాపం కొని తెచ్చుకోవలసి ఉంటుంది."

రైలు కదిలింది. రైలుకన్నా ముందుగా నా జీవితం కదిలిపోయింది. దూరం అయిపోతూ చేయి ఊపుతూన్న రాధను చూస్తూంటే నేను జీవితాన్ని ఎక్కడ పారవేసుకున్నానో అప్పుడే హఠాత్తుగా తెలిసివచ్చింది. మనస్సులో ఎక్కడో మొదలైన తుఫాను నా ఒంటరితనాన్ని ఆసరాగా తీసుకుని అంతకంతకు విస్తరించి నన్ను అపాదమస్తకమూ స్వాధీనం చేసుకుంది. మెరుపు మెరిసి ఒక్కసారిగా నేను భరించరాని వెలుగు నన్ను తోసుకువచ్చినట్లు రాధ గుంటూరు ఎందుకు వెళ్లిందో తెలిసిపోయినట్లనిపించింది.

నేను ఎక్కడో తప్పటడుగు వేశాను.

నేను నిష్కారణంగా ఓ జీవితాన్ని పీక నులిమి చంపివేశాను.

అది మొదలు. . . అది మొదలు. . .

ఎవరు ఏడుస్తున్నారు?

నేనా?. . . నేనా?

లేదు. నేను ఏడవటం లేదు.

"అమ్మ ఏడుస్తూంది" మధూ అన్నాడు.

"అమ్మా! ఎవరి అమ్మ?"

"రాధ అమ్మ!"

రాధ అమ్మ! రాధమ్మకు గుంటూరులో ఏం జబ్బు వచ్చింది? ఎందు కలా పాలిపోయి, పాలిపోయి వచ్చింది? రమణి ఏదో చెబుతూంది. కానీ నన్ను బుర్ర వేయటం లేదు. రమణి రాధలో ఏం చూసింది? రాధ అంటే రమణికి ఎందు కంత ప్రేమ?

రమణి రాధకు పెళ్లిసంబంధాలు చూస్తానంది. "రాధను మా తమ్ముడికి చేసుకోవాలని ఉంది" అంది.

నేను హఠాత్తుగా, చాలా హఠాత్తుగా అన్నాను: "వద్దు."

"ఏం? ఎందుకని? రాధలోని మంచితనం మీ రెప్పుడూ చూశ్లేదా?"

రాధలోని మంచితనం!

నువ్వు చూశావా, రమణీ?

నేను చూడలేను. రాధ మంచితనం నేను చూడలేను.

నీ కెలా చెప్పను? రాధ మంచితనాన్ని నేను అనుభవిస్తున్నాను. నేను రాధను అవమానించాలనుకున్నాను, రమణీ! ఒక్క రాధనే కాదు, మధూనూ, వాళ్ల అమ్మనీ, అందరినీ అవమానించాలనుకొన్నాను. రాధ ఏడుస్తూంటే, అసహ్యంగా నా వంక చూస్తూంటే కసితో, బాధతో క్రిగ్గిళ్లి చచ్చిపోయి ఉంటే హాయిగా సంతృప్తి పడదామనుకొన్నాను.

ఎందుకో చెప్పలేను.

కారణాలు ఇప్పటికీ వెదుకుతూనే ఉన్నాను.

కానీ వీళ్ళు ఏడవరేం?

నన్ను అసహ్యించుకోరేం?

నేను వీళ్లకు చేసిన అన్యాయాన్ని వీపు వింటే చాలు. నాతో కాపరంకూడా చేయలేవు.

కానీ వీళ్ళు నన్ను ఏమీ చేయటం లేదు. ఏదోలా చూడటం లేదు. నన్ను కించిత్తు విడిగానైనా ఉంచటం లేదు.

వీళ్ళ మంచితనంతో నన్ను తినేస్తున్నారు, రమణీ!

నేను అడక్కున్నా వీళ్ళు నన్ను ఎందుకు అంత నిశ్చింతగా క్షమించారు? ఈ నిర్వికారత నేను

భరించలేను.

నా గుండెల్లోకి చూడు, వీళ్ల మంచితనం పేరుకొని పేరుకొని నన్ను ఎలా దహించివేస్తూందో!

వీళ్లు నన్ను అసహ్యించుకోకపోతే, వీళ్లు నన్ను నిరాధారంగా వదిలెయ్యకపోతే, నేను నిజం చెబుతున్నాను, రమణీ, ఈ రంపపుకోతలో నేను చచ్చిపోతాను.

నేను... నీ మొగుణ్ణి... చచ్చిపోతాను, రమణీ, చచ్చితీరతాను.

"రారనుకున్నాను. మీరూ వచ్చారా?" రమణి ప్రశ్నిస్తూంది.

ఎక్కడినుంచి?

"నీవూ రాధను చూడాలనే వచ్చావా?"

"నా రాధను నేను కడసారి చూసుకోవద్దా?"

"కడసారి? ఎక్కడికి వెడుతూంది రాధ?"

"అటు చూడండి!"

భగ్గుమని మంట. పక్కనే నించుని ఉన్న నా రక్తనాళాల్లోకి ప్రాకి మాడువాసన కొడుతున్న భావన. తళతళ మెరుస్తూన్న చీకటిని కాల్చివేస్తూ మరో అగ్నికిరణం. రాధ ముఖంమీదుగా మెరుపు. మెదడులో ఏదో జల్లుమన్న విరుపు.

నిద్రిస్తూన్న రాధ ముఖం చుట్టూ ఎన్ని కాంతి వలయాలు?

మెదడు గోడలు అంటుకుని పేలిపోతున్నట్లు . . . ఒంటినిండా చెమటలు. నన్ను చూడనివ్వండి. ఏం జరుగుతూందో నన్ను చూడనివ్వండి! నన్ను... నన్ను చూడనివ్వకుండా ఎవ్వరు ఎవ్వరిలా నా మీదకు, మీదకు వచ్చేస్తున్నారు.

ఎవరు?

మవ్వా? కృష్ణా!

రాధను చూశావా?

రమణీ! రమణీ! చూశావా మీ తమ్ముడు!

ఇంతముందుగా వచ్చావేం, కృష్ణా! పెళ్లి ఇంకా పదిరోజులుందిగా? రాధను చూడాలనిపించి వచ్చావా?

నాకు తెలుసు నీ కలాగే అనిపిస్తుంది.

ఇప్పుడు ఒక్క నాకు తప్ప అందరికీ... అందరికీ రాధను చూడాలనే అనిపిస్తుంది.

పోనీ, ఈ ఒక్కమాటూ నేనూ చూస్తాను. చూడనివ్వండి. ఏమీ? దారి ఇవ్వరా?

నీ తోడు, మధూ! నాకు రాధను చూడాలని ఉంది. రాధమీద నా కేమీ కసిలేదు.

"అవును."

రెండు రోజుల మలేరియా రాధను చంపిందా?

"మలేరియా రాధను చంపిందని ఎవరన్నారు?"

"ఇంకెవరు చంపారు?"

"నీవూ, నేనూ, రమణీ, కృష్ణా."

"నే నేమీ చంపలేదు."

ఈ గొంతు నాదికాదే! ఎవరూ? కృష్ణా!

సర్లే! నీవూ నీ బోడిప్రాబ్లెమ్సూ! మధూ అబద్ధం చెప్పడు.

నీవుకూడా రాధను చంపేఉంటావు.

"నాకు వచ్చిన ఈ ఉత్తరం నీవు వ్రాసింది కాదా?" మధూకు ఉత్తరం వ్రాశాడా కృష్ణ?

"అవుతే?"

"ఉత్తరమా? ఏం ఉత్తరం?" రమణి! పాపం, రాధను తమ్ముడికి చేసుకోవాలనుకుంది.

ఇప్పుడు ఒప్పేసుకోగల ధైర్యం మాత్రం నీ కెక్కడి నుంచి వచ్చింది?"

"డాక్టర్ వనజను చూశాక!"

"వనజ?"

ఉపసంహారంలోగూడా కొత్త కారెక్టర్‌ను పరిచయం చేయవచ్చా?

"గుంటూరులో రాధకు వచ్చిన పెద్ద జబ్బును నయం చేయటానికి నీకు సాయం చేసిందే! ఆవిడ!"

అవునవును. మరిచేపోయాను. చూడు, రమణీ! రాధకు గుంటూరు జబ్బు తిరగబెట్టిందేమో!

"ఆ ఉత్తరం నీవు నాకు వ్రాసిఉంటే బావుండేది, కృష్ణా! మన అందరి జీవితాల్లో నీలినీడల్ని చీలికి అమృతాన్ని పంచిపెట్టే ఆనందమయి నీకు అక్కర్లేక పోయినా నేను కాపాడుకునేదాన్ని. అయినా, మధూ నా రాధీ ఈ ఉత్తరం చదివినంత మాత్రాన్నే ఇంతటి



ఠాన వెలిశాక ఫోటో—ఎమ్. ఆర్. వెంకటరమణన్ (మద్రాసు-4)

ఇదిగో, రమణీ! మధూ నా మాటలు నమ్మటం లేదు. నీ వైనా చెప్పు, కృష్ణా! రాధను నీవు పెళ్లిచేసుకోవద్దు! నేనే చేసుకుంటాను. రాధ అంటే నీకూ ఇష్టమే కదూ, రమణీ!

నేను రాధను చేసుకుంటాను.

నీకు విడాకులిస్తాను. నన్ను రాధను చేసుకోనిస్తావు కదూ!

మీ రందరూ వద్దన్నానసరే నేను రాధనే చేసుకుంటాను. ఆఖరికి రాధే వద్దన్నా సరే!

ఏం? ఎందుకు ఏడుపుముఖాలు పెట్టారు?

*ఎక్కడినుంచి వచ్చారు? మీ ఏడుపుముఖాల్తో,* మీరూను!

ఏదీ రాధ? చెప్పరేం?

"చచ్చిపోయింది!"

రాధ చచ్చిపోయిందా?

"తమ్ముడి ఉత్తరం మీరూ చూడవలసిందే! చూడండి!"

ఏం? అలా పొడుచుకుని చూస్తున్నావు, రమణీ! నీ తమ్ముడి రాత ఏమీ బాగాలేదల్లే ఉందే! అక్షరాలు కనిపించడం లేదా? అదుగో! అలా రాధ వెలుగులో చదువుకో!

అంతా అయ్యాక ఇంకా ఏమిటి పొడుపస్నెన్నా నువ్వూను! అలా పళ్లు బిగించి ఊపిరి తియ్యకపోతే ఇందులో ఏముందో ఏడవరాదూ!

*'ఒరేయ్ కృష్ణా, ఇది నీ రాతేనా?'*

ముఖంమీద రాసున్నదానల్లే కనిపిస్తూంటే ఇంకా సందేహమా?

"కృష్ణా! ఇదేమిటి? నాకు తెలీకుండా నీవు ఏ క్రిస్టియన్ని పెళ్లి చేసుకున్నావు? ఇంత హఠాత్తుగా బేల అయిపోయిందంటే నమ్మలేకుండా ఉన్నాను."

"రాధ ఈ ఉత్తరం చదివిందని ఎవరన్నారు? ఆ బేలతనం నాది, రమణీ! నాది!"

వెలుగుతూన్న రాధ హఠాత్తుగా ఆరిపోయింది.

రమణి విస్తుపోయింది. "మధూ చెప్పిందే రైటు, కృష్ణా! రాధను నీవూ, నేనూ, వారూ, మధూ చంపేశాము."

కాదు. మధూ చెప్పింది రైటు కాదు. రాధను చంపింది నలుగురుకాదు. అయిదుగురు.

నీవు, నేనూ, కృష్ణా, మధూ, వనజా.

ఏ ఒక్కరం చంపకపోయినా పాపం, రాధ బతికి ఉండేదా? ఎవ్వరూ మాట్లాడరేం?

అయినా ఇంక ఏమి మిగిలిఉంది మాట్లాడటానికి? ★